ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి

కురాడి శ్రీనివాస్

సుల్తాన్ బజార్, ఫిబ్రవరి 9 : హైదరాబాద్ జిల్లా పరిధిలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ కార్యదర్శి కురాడి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ఎంతో నమ్మకంతో తనను జిల్లా శాఖ కార్యదర్శి గా నియమించినందుకు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు మారం జగదీశ్, ప్రధాన కార్యదర్శి ముజీబీ హుస్సేనీ, హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు ఎస్. విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు కె. ఆర్. రాజ్ కుమార్, కోశాధికారి బాలరాజు, తెలంగాణ సెంట్రల్ యూనియన్ కార్యవర్గ సభ్యులకు హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సంఘాల ధర్నాకు హాజరు కావాలి

ప్రజా సంఘాల ధర్నా కరపత్రాలను విడుదల చేస్తున్న సీపీఎం కన్వీనర్ నాగేశ్వర్‌రావు

సుల్తాన్ బజార్, ఫిబ్రవరి 9: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల జనాభా కనుగుణంగా కేంద్ర బడ్జెట్ లో కేటాయింపులు పెంచాలని రేపు ఇందిరాపార్కు వద్ద ప్రజా సంఘాల ధర్నాకు పెద్ద ఎత్తున హాజరు కావాలని గోషామహల్ నియోజకవర్గం సీపీఎం కన్వీనర్ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం దేవినగర్ బస్తీలో ధర్నా కరపత్రాలను అయన యువజన నాయకులతో కలిసి విడుదల చేశారు.

క్రికెటర్ ధృతి కేసరికి సన్మానం

మహిళల క్రికెట్ అండర్-19 ప్రపంచ కప్ గెలిచిన జట్టులో సభ్యురాలు ధృతి కేసరిని మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు ఆదివారం సన్మానించారు. ఇటీవల మలేషియాలో జరిగిన అండర్-19 ప్రపంచ కప్ ను ఇండియా గెలిచిన విషయం విదితమే. హైదరాబాద్ రామాంతపూర్‌కు చెందిన ధృతి కేసరిని వీహెచ్ తననింటి వద్ద సత్కరించి దేశానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, శ్రీకాంత్ కేసరి పాల్గొన్నారు.

– అంబర్‌పేట, ఫిబ్రవరి 9

శివకుమార్‌యాదవ్ సేవలు చిరస్మరణీయం

శివకుమార్ యాదవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

కాచిగూడ, ఫిబ్రవరి 9 : ఆల్ ఇండియా కబడ్డీ క్రీడకారుడు, ఎస్‌బీఐ అసిస్టెంట్ మేనేజర్ చిట్టబోయిన శివకుమార్ యాదవ్(65)సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. లడ్డూయాదవ్ ఆధ్వర్యంలో చెప్పల్‌బజార్‌లో ఆదివారం శివకుమార్ యాదవ్ సంస్మరణ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ పార్లమెంట్ సభ్యుడు అంజన్‌కుమార్‌యాదవ్, మాజీ ఎంపీ కాసాని జ్ఞానేశ్వర్, కార్పొరేటర్లు అమృత, కల్పనయాదవ్‌లతో పాటు గజ్జల నగేశ్, పలువురు రాజకీయ నాయకులు పాల్గొని శివకుమార్ యాదవ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వినోద్‌యాదవ్, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, ఎక్కాల నందు, నందకిశోయాదవ్, ఎక్కాల కన్నా, ఎల్.రమేశ్, సి.వినోద్‌యాదవ్, కుటుంబ సభ్యులు, కబడ్డీ క్రీడకారులు, ఎస్‌బీఐ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు

సన్మానం

బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా లంకల దీపక్‌రెడ్డి ఆదివారం బర్కత్‌పుర నగర కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్, సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు, కన్నె రమేశ్‌యాదవ్ తదితరులు దీపక్‌రెడ్డిని అభినందించి ఘనంగా సన్మానించారు.

– కాచిగూడ, ఫిబ్రవరి 9

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

మాట్లాడుతున్న అవంతి కళాశాలల చైర్మన్ శ్రీనివాసరావు

కాచిగూడ, ఫిబ్రవరి 9 : విద్యార్థులు ఒక లక్ష్యంతో చదివినప్పుడే అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని మాజీ ఎంపీ, అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు, చైర్మన్ ఎం. శ్రీనివాస్‌రావు అన్నారు. బర్కత్‌పుర అవంతి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో కాంక్లేవ్-2025 పేరుతో జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమం ఆదివారం కాచిగూడ మున్నూరుకాపు సంఘంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎం.శ్రీనివాస్‌రావు హాజరై మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివినప్పుడే ఏ రంగంలోనైనా రాణించగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం. జ్ఞానేశ్వరి, డాక్టర్ ఎం.ప్రియాంక, శ్రవణ్‌కుమార్, నందీశ్, హెచ్‌ఆర్ జయప్రద, అప్పారావు, డాక్టర్ వెంకటరావు, సెక్రటరీ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బీపీ చెక్ చేస్తున్న వైద్యులు

అబిడ్స్, ఫిబ్రవరి 9 : ప్రజలు, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని గోశామహల్ నియోజవర్గం ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. ఆదివారం జాంబాగ్ లోని, యాదవ్ సంఘం భవనంలో, అగర్వాల్ మానవ సేవ మంచ్, జాంబాగ్ యాదవ సంఘంల సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ఎమ్మెల్యే రాజాసింగ్, బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షుడు వి. పాండుయాదవ్, విఠోబ దేవాలయ కమిటీ అధ్యక్షుడు వి. కిషన్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం అధ్యక్షుడు బోయిని వెంకటేశ్‌యాదవ్, కోశాధికారి మనిష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు, సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అగర్వాల్ మానవసేవ మంచ్, జాంబాగ్‌యాదవ్ సంఘం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, పేదలకు, ఉచితంగా వైద్య చికిత్సలు, మందులు అందించడం గొప్ప విషమని అన్నారు,

నుమాయిష్ పొడిగింపునకు అనుమతి నిరాకరణ

అబిడ్స్, ఫిబ్రవరి 9 : నాంపల్లిలోని నుమాయిష్‌కు ఈ నెల 15తో ప్రదర్శన గడువు ముగుస్తున్న తరుణంలో మరో రెండు రోజుల పాటు ప్రదర్శనకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి సురేందర్ రెడ్డి చేసిన దరఖాస్తును నగర సీపీ సీవీ ఆనంద్ తిరస్కరించారు. ప్రతి ఏడాది నుమాయిష్ జనవరి 1 న ప్రారంభమై 45 రోజుల పాటు కొనసాగి ఫిబ్రవరి15న ముగుస్తుంది. అయితే ఈ ఏడాది రెండు రోజులు ఆలస్యంగా అంటే జనవరి 3న నుమాయిష్ ప్రారంభమైన నేపథ్యంలో ఫిబ్రవరి 17 వరకు సొసైటీ నిర్వాహకులు పోలీసులను అనుమతి కోరడంతో వారు తిరస్కరించారు. కాగా మరో వైపు నుమాయిష్‌లో స్టాళ్లు ఏర్పాటు చేసిన వారు మాత్రం తమకు వారం రోజులు పొడిగించాలని ప్రతి రోజూ సొసైటీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహకులు ప్రైమ్ పేరుతో తమ నుంచి అధిక మొత్తంలో ఫీజులు నిర్ణయించారని ఇపుడు గడువు పొడిగించకపోతే తమకు నిర్ణయించిన ప్రైమ్ ఫీజులు చెల్లించమని హెచ్చరిస్తున్నారు.

డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న బైరగోని రాజుగౌడ్

రవీంద్రభారతి, ఫిబ్రవరి 9 : రాష్ట్రంలో అసంఘటిత కార్మికులుగా ఉన్న లక్షలాది మంది డ్రైవర్లనకు తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ సెక్యూర్ డ్రైవర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బైరగోని రాజుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బైరగోని రాజుగౌడ్ మాట్లాడుతూ.. డ్రైవర్స్ లైసెన్స్‌పై ఉన్న ప్రమాద బీమా రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి, సాధారణ మరణం పొందితే కూడా వర్తింపజేయాలని కోరారు. కుల, మత బేధంలేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ డ్రైవర్‌కు సబ్సిడీ వాహనాలు ప్రభుత్వం అందించాలన్నారు. పెంచిన గ్రీన్ టాక్స్ , క్వార్టర్ టాక్స్‌లను తగ్గించాలని, ఓలా, రాపిడో, ఉబేర్‌లను నిషేధించి ప్రభుత్వమే రవాణా ఆప్‌ను రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు. పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ రేట్లకు అనుగుణంగా ఆటో, క్యాబ్ చార్జీలు పెంచాలని, అర్హులైన ప్రతి డ్రైవర్‌కు డబుల్ బెడ్‌రూమ్‌లు కట్టించి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంత మహేశ్‌ముదిరాజ్, బి.ప్రసాద్, పొడుగుశ్రీకాంత్, జి.అనిల్, పవన్, జె.కుమార్, వంగ కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో యువత ముందుఉండాలి

జియాగూడలో బోలుసింగ్ కేసరి ఓపెన్ తెలంగాణ కుస్తీ పోటీలను ప్రారంభిస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్, కార్వాన్ డివిజన్ కార్పొరేటర్ స్వామియాదవ్

జియాగూడ, ఫిబ్రవరి 9 : క్రీడా పోటీల్లో యువత ఎల్లప్పుడు ముందుండాలని కార్వాన్ఎమ్మెల్యే మహమ్మద్ కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. ఆదివారం జియాగూడ మున్సిపల్ ప్లే గ్రౌండ్‌లో జరుగుతున్న బోలుసింగ్ కేసరి నాలుగవ ఓపెన్ తెలంగాణ కుస్తీ పోటీలను కార్వాన్ డివిజన్ కార్పొరేటర్ మండగిరి స్వామియాదవ్, గులాబ్ సింగ్ పైల్వాన్, ఆర్గనైజర్ ధరమ్ సింగ్ పైల్వాన్‌లతో కలిసి కుస్తీ పోటీలను ప్రారంభించారు. బోలు సింగ్ జ్ఞాపకార్థం వారి పేరుతో కుస్తీ పోటీలను నిర్వహిస్తూ మల్లయోధులకు మంచి ప్రోత్సాహకాన్ని అందిస్తున్నారని ఎమ్మెల్యే కౌసర్ మోహినుద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , కార్వాన్ డివిజన్ కార్పొరేటర్ స్వామియాదవ్‌లను ఘనంగా సన్మానించారు.

బీసీల రాజకీయ, ఉద్యోగ రిజర్వేషన్లను దెబ్బ తీయడానికి సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర

కాచిగూడ, ఫిబ్రవరి 9 : బీసీల జనాభా సంఖ్యను తక్కువగా చూపించి, బీసీల రాజకీయ హక్కులు, విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను దెబ్బతీయడానికి సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర పన్నుతున్నాడని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్ గౌడ్ ఆరోపించారు. ఆదివారం నింబోలిఅడ్డా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన కులగణన సర్వే తప్పుల తడకగా ఉందని, బీసీ జనాభా తగ్గించి చూపడంపై తక్షణమే సమగ్ర సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ జనాభాను కోటి 64 లక్షలకు తగ్గించి చూపించి ప్రభుత్వం గణాంకాల్లో గారడి చేసిందని, విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసుల లెక్కలు తీయలేదని పేర్కొన్నారు. పది శాతం ఉన్న ఓసీల జనాభా పెరినప్పుడు 54 శాతం ఉన్న బీసీలు పెరగకుండా ఎలా తగ్గిందని సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పి.కృష్ణ, ముత్యాల్‌రావు, ప్రశాంత్ నిమ్‌కర్, సత్యపాల్ సింగ్, భాస్కర్, ప్రదీప్‌గౌడ్ పాల్గొన్నారు.

శ్రీ మహాశివ రాత్రి జాగరణ బ్రోచర్ ఆవిష్కరణ

శివ మహాజాగరణ మహోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సమితి సభ్యులు

అబిడ్స్ ఫిబ్రవరి 9 : మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే మహాజాగరణ మహోత్సవం 13 వ వార్షికోత్సవాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు శ్రీ మహా శివరాత్రి జాగరణ సేవా సమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానందం గుప్తా అన్నారు. ఆదివారం రహీంపురా సత్తెన్నగల్లీ లోని శంకరజీ హనుమాజీ దేవాలయంలో శ్రీ శివ మహాజాగరణ మహోత్సవ బ్రోచర్‌ను సమితి సభ్యులు విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఎస్. రాజన్ కుమార్, కోశాధికారి డి. రాజేందర్ సింగ్, సహ కోశాధికారి టి. సచిన్ రాజ్‌సింగ్, సలహాదారులు ప్యాట రాజకుమార్, బానూరి నర్సిములు గుప్తా, యాద శ్రీనివాస్ గుప్తా, గోపాల్ సింగ్, సురేందర్ సింగ్, విశ్వనాథ్ ఆనంద్ కుమార్, తోట శ్రవణ్ కుమార్, జంగం పాండు, పి. లక్ష్మీనారాయణ, చుక్క నవీన్, ఆకారపు శ్రీనివాస్ గుప్తా, పి. సందీప్ గుప్తా, కె. నరేశ్ గుప్తా, ఏ. రవి కుమార్, టి. కూలదీప్ సింగ్, జె. హరి నాథ్, ఎన్. సురేశ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రామాచారికి వంశీ కేవీ రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు

రామాచారికి అవార్డును బహూకరిస్తున్న సి.హెచ్. విద్యాసాగర్‌రావు, కేవీ రమణాచారి

రవీంద్రభారతి, ఫిబ్రవరి 9 : వంశీ ఆర్ట్ థియేటర్స్ వంశీ కల్చరల్, ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో పూర్వ ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కేవీ రమణాచారి 73 జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు, నంది అవార్డు గ్రహీత ఎల్ఎంఎ బాలగాంధర్వం వ్యవస్థాపకుడు గురు కొమాండూరి రామాచారికి వంశీ కేవీ రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు -2025 బహూకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా మాజీ మహారాష్ట్ర గవర్నర్ సి.హెచ్. విద్యాసాగర్‌రావు, కిమ్స్ ఫౌండర్, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య, డాక్టర్ కేవీ రమణాచారి, రేలంగి నరసింహారావు, ఆచార్య ఎన్.గోపి తదితరులు విచ్చేసి రామాచారికి పురస్కారాన్ని బహూకరించారు.

వృద్ధుడు మృతి

కాచిగూడ, ఫిబ్రవరి 9: అనారోగ్యంతో రైల్వేస్టేషన్‌లో వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు(60)శివరాంపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం చివర్లో అనారోగ్యంగా ఉంటూ శనివారం రాత్రి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై నీలి రంగు చొక్కా, గోధుమ రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.3 ఉన్నట్లు పేర్కొన్నారు. కేసును కాచిగూడ రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆసిఫ్‌నగర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

రంజాన్ మాసం సమీపిస్తుండటంతో నియోజకవర్గంలోని మసీదులను అన్నిరకాలుగా అభివృద్ధి పరుస్తున్నామని నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం డివిజన్లోని ప్రియా కాలనీలో ఉన్న ఇలా ఈ మసీదులో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మమ్మద్ మాజీద్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో ముస్లిం లకు ప్రార్థనల కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా మసీదులలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి ఎండీ మూసా తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 9

గురుకుల విద్యార్థులను గొప్ప క్రీడాకారులుగా తీర్చిదిద్దాలి

పీఈటీల కృతజ్ఞత సభలో పాల్గొని అభివాదం చేస్తున్న ఆర్. కృష్ణయ్య

రవీంద్రభారతి, ఫిబ్రవరి 9: రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులను గొప్ప క్రీడాకారులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత వ్యాయామ విద్యా ఉపాధ్యాయులపై ఉందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్. కృష్ణయ్య అన్నారు. తెలంగాణ సంక్షేమ గురుకుల స్కూల్స్ వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన రాష్ట్ర ప్రభుత్వానికి పీఈటీల కృతజ్ఞత సభలో ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. రాష్ట్రంలోని గురుకుల విద్యార్థులు అన్ని రంగాలలో అగ్రస్థానంలో రాణించే విధంగా పీఈటీలు కృషిచేయాలని తెలిపారు. విద్యార్థులు మానసిక వికాసానికి దోహదం పడే విధంగా పీఈటీలు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ప్రతి హైస్కూల్‌లో వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు ఉండాలని , రాష్ట్రంలో ఖాళీగా 1600 పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నిరుద్యోగ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు మాదగోని సైదులుగౌడ్, నిరుద్యోగ జేసీ చైర్మన్ నీల వెంకటేశ్, బి.లక్ష్మయ్య, పర్వతాలుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జుమ్మేరాత్ బజార్‌లో విద్యుత్ స్తంభాలను ఢీకొట్టిన లారీ

- తెగిపడిన విద్యుత్ వైర్లు, రెండు స్తంభాలు ధ్వంసం
- డ్రైవర్‌ను పోలీస్‌స్టేషనకు తరలించిన పోలీసులు
- అర్ధరాత్రి పీఎస్‌లో హల్‌చల్ చేసి నిదింతులను తీసుకు వెళ్లిన ఎంఐఎం ఎమ్మెల్సీ రహమత్‌బేగ్

షాహినాయత్ గంజ్ పీఎస్‌లో తన అనుచరులతో ఎంఐఎం ఎమ్మెల్సీ రహమత్ బేగ్

అబిడ్స్, ఫిబ్రవరి 9: జుమ్మేరాత్ బజార్‌లో శనివారం అర్ధరాత్రి ఓ లారీ అదుపుతప్పి బీభత్సం సృష్టించింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జుమ్మేరాత్ బజార్‌లో ఓ ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన లారీ శనివారం అర్ధ రాత్రి అదుపుతప్పి రెండు విద్యుత్ స్తంభాలను ఢీ కొట్టడంతో రెండు ఒరిగిపోవడంతో పాటు విద్యుత్ వైర్లన్నీ ఒక్కసారిగా నేలపై పడి మంటలు చెలరేగాయి. దీతో స్థానికంగా ఉన్న ట్రాన్స్‌పోర్ట్ సిబ్బంది, ప్రజలు తీవ్ర భయాందోళనకు గురై పరుగులు తీశారు. సమాచారం అందుకున్న షాహినాయత్ గంజ్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమైనటువంటి లారీతో పాటు లారీ డ్రైవర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న ఎంఐఎం ఎమ్మెల్సీ రహమత్ బేగ్ అక్కడికి చేరుకొని లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకోవడం పై పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. విద్యుత్ శాఖ ఫిర్యాదు లేకుండా ఎలా అరెస్టు చేస్తారని పోలీసుల పై విరుచుకుపడ్డారు. అంతే కాకుండా పోలీసుల అదుపులో ఉన్న లారీని, డ్రైవర్‌ను విడిపించుకుని పోయాడు. అయితే విద్యుత్ శాఖకు వాటిల్లిన నష్టం చెల్లిస్తామని తెలపడంతో విద్యుత్ అధికారి సైదా నాయక్ తమ శాఖ తరపున ఫిర్యాదు చేయడం లేదని తెలిపారు. అయితే విద్యుత్ శాఖకు ఎలాంటి నష్ట పరిహారం చెల్లించలేదని తెలిసింది. ఈ విషయమై విచారణ చేపడ్తామని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు.

తప్పుల తడకగా కులగణన

ఎల్బీనగర్‌లో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న నాయకులు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 9: కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణన తప్పుల తడకగా ఉందని వెంటనే రీ సర్వే చేయించాలని సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కులగణన లెక్కలు తప్పుల తడకగా ఉన్నాయని ఆరోపిస్తూ ఆదివారం ఎల్బీనగర్ రింగ్‌రోడ్డు సమీపంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సోషల్ జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో ప్లకార్డులు చేతబూని నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. చామకూర రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024లో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల సర్వే రిపోర్ట్‌లో లో పాలున్నాయన్నారు. రాష్ట్రం మొత్తం జనాభాతో పాటు బీసీల జనాభాను తగ్గించి చూపారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభు త్వం బీసీ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి కేవీ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల సర్వే రిపోర్టులను ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనపై సోషల్ జస్టిస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నాలుగు పేజీల బహిరంగ లేఖను విడుదల చేశారు. నిరసనకు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్‌గౌడ్ మద్దతు తెలిపారు.

పోలీస్ స్టేడియంలో ఉస్మానియాను నిర్మించవద్దు

భీశ్వ ఓం ప్రకాశ్

సుల్తాన్ బజార్, ఫిబ్రవరి 9 : ఎంతో మంది యువకులను పోలీస్ శిక్షణలో తీర్చిదిద్దిన గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా నూతన భవనాన్ని నిర్మించవద్దని రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీశ్వ ఓం ప్రకాశ్ ప్రభుత్వానికి ఆదివారం ఓ ప్రకటనలో సూచించారు. సీఎం రేవంత్రెడ్డి ఉస్మానియా దవాఖాన నూతన భవనం నిర్మాణం కోసం గోషామహల్ పోలీస్ స్టేడియంలో భూమి పూజ చేసి ప్రారంభించేందుకు చేస్తున్న చర్యలను పునరాలోచించాలని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో 50 ఏండ్లకు పైగా పేద ప్రజలకు వైద్య సేవలు అందించిన ఉస్మానియాను అక్కడి నుంచి తరలించవద్దని ఆయన ప్రభుత్వానికి హితవు పలికారు. ఉస్మానియా దవాఖానను జనావాసాల మధ్యల నిర్మిస్తే ఎలా అని అయన ప్రశ్నించారు. దవాఖాన లో మార్చురి ఉండటంతో అక్కడి నుంచి వచ్చే దుర్వాసనతో స్థానికులు త్రివ అనారోగ్యాల పాలవుతారని అయన అన్నారు. దవాఖానకు ప్రధాన రహదారి బేగంబజార్ మీదుగా తీస్తారని సమాచారం. నగరంలో అతి పెద్ద వ్యాపార కేంద్రంగా బేగంబజార్ ప్రసిద్ధి గాంచింది అని అన్నారు. ఎంతో మంది యువకులకు పోలీస్ శిక్షణ ఇవ్వడంలో పోలీస్ స్టేడియం ఎంతో పేరుగాంచిందని అన్నారు. ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి గోషామహల్లో ఉస్మానియా భవనాన్ని నిర్మించేముందు పునరాలోచించాలని ఆయన కోరారు.

కేంద్ర ప్రభుత్వ స్పౌజ్ బదిలీలు చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న స్పౌజ్ ఫోరం ప్రతినిధులు

రవీంద్రభారతి : రాష్ట్ర ప్రభుత్వం తరహాలోనే కేంద్ర ప్రభుత్వం స్పౌజ్ బదిలీలు చేపట్టాలని తెలంగాణ సెంట్రల్ స్పౌజ్ ఫోరం రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫోరం ప్రతినిధులు కుమారస్వామి, నాందేవ్ జాదవ్, శైలజ మాట్లాడుతూ.. భార్యాభర్తలు ఒకరు రాష్ట్ర, మరొకరు కేంద ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారిని పరిగణలోకి తీసుకోలేదన్నారు. దాని కారణంగా తమ పిల్లలకు దూరమై , తీవ్ర మానసిక ఒత్తిడికి గురువుతున్నామన్నారు. తాము కూడా తెలంగాణ ప్రాంతానికి చెందిన ఉద్యోగులమేనని, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తున్న వారిని వారి సొంత జిల్లాలకు బదిలీలు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలింల తొలగింపు

లంగర్‌హౌస్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య ఆధ్వర్యంలో ఆదివారం లంగర్ హౌస్ రింగ్ రోడ్డు ప్రాంతంలో కార్ల అద్దాలుకున్న బ్లాక్ ఫిలింలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యజమానులు కారు అద్దాలకు బ్లాక్ ఫిల్మ్‌లు లేకుండా చూసుకోవాలని అన్నారు.

– మెహిదీపట్నం